హైదరాబాద్ వార్త

6న జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్

-రేపు స్టాండింగ్ కమిటీతో మేయర్ విజయలక్ష్మి భేటీ
-అభివృద్ధి పనులు, ప్రతిపాదనలపై చర్చించే అవకాశం
-ఇప్పటికే 148 ప్రశ్నలను పంపిన కార్పొరేటర్లు
చర్చకు ఎంపిక చేసినవి 25 ప్రశ్నలు
-బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఎలా వ్యవహరిస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్, జూలై 2,ప్రభాతవార్త:
నగర ప్రజలకు ముఖ్యమైన సేవలను అందించే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పాలకమండలి సమావేశం ఈనెల 6న జరగనుంది. అలాగే పౌరసేవల నిర్వాహణ, అభివృద్ధితోపాటు పరిపాలనా పరమైన నిర్ణయాలు తీసుకోవటంలో కీలకపాత్ర పోషించే స్టాండింగ్ కమిటీ రేపు (4న) సమావేశం కాన్నుట్లు తెలుస్తుంది. ఈకమిటీ మార్చి నెలలో ఏర్పాటై ఒకసారి సమావేశమైంది. ఆతర్వాత ఎలక్షన్ కోడ్ రావడంతో తిరిగి సమావేశమయ్యే అవకాశం కుదరలేదు. ఈనేపథ్యంలో గురువారం జరబోయే నిర్వహించే స్టాండింగ్ కమిటీ మీటింగ్కు మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అధ్యక్షతన సమావేశమై పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించనున్నారు. ఆతర్వాత 6వ తేదీన నిర్వహించనున్న కౌన్సిల్కు మొత్తం 150మంది కార్పొరేటర్ల నుంచి 148 ప్రశ్నలు రాగా అందులో కౌన్సిల్ సమావేశంలో చర్చకు, అధికారుల నుంచి సమాధానం కోసం మేయర్ 25 ప్రశ్నలను ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. పాలకమండలి సమావేశంలో ప్రధానంగా శానిటేషన్ ,దోమల బెడద, సీజనల్ వ్యాధులు, కుక్కలు, జిహెచ్ఎంసి అప్పులు, ఆర్థిక సంక్షోభవంతోపాటు టాక్స్ కలెక్షన్ , టౌన్ప్లానింగ్ అంశాలపై రసవత్తరమైన చర్చ జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. ఇందుకు పలు ప్రజాసమస్యలపై అధికారులను నిలదీసేందుకు బిజెపి కార్పొరేటర్లు సిద్దమవుతన్నట్లు సమాచారం. అలాగే తమ ప్రశ్నలు కౌన్సిల్లో ప్రస్తావన తేకుంటే నిరసన వ్యక్తం చేయాలని కొందరకు కార్పొరేటర్లు భావిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే జిహెచ్ఎంసి అప్పులు, ఆదాయ వనరులపై కార్పొరేటర్లు అధికారులను ప్రశ్నించే అవకాశం ఉంది. బిఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం వర్షాకాలం సహాయక చర్యలు, నాలాల విస్తరణ, పూడిక తీత పనులతోపాటు పలు ప్రజాసమస్యలపై ప్రశ్నించే అవకాశం కనిపిస్తుంది.

బిఆర్ఎస్ అధికార ప్రక్షమా ..ప్రతిపక్షమా ..?
గ్రేటర్ హైదరాబాద్ పాలకమండలిలో బిఆర్ఎస్ కార్పొరేటర్ల పరిస్థితి ఏంటన్నది ఆసక్తి రేపుతుంది. ఆపార్టీ కార్పొరేటర్లు తాము ఇప్పుడు అధికార పక్షమా..ప్రతిపక్షమా అని తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. సాంకేతికంగా బిఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నా ..మారిన రాజకీయ పరిస్థితులతో ఆపార్టీ కార్పొరేటర్లు ఎలా వ్యవహరిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. 2019లో రెండోసారి మేయర్ పీఠం దక్కించుకున్న బిఆర్ఎస్.. మేయర్గా కెకె కూతురు గద్వాల విజయలక్ష్మీకి అవకావం కల్పించింది. అలాగే డిప్యూటీ మేయర్గా మోతే శ్రీలతా శోభన్రెడ్డిని ఎంపిక చేసింది. అప్పుడు అంతా సవ్యంగా సాగినా ప్రభుత్వం మారిన తర్వాత పరిస్థితితులు మారిపోయాయి. మేయర్, డిప్యూటీ మేయర్తో పాటు మరికొంతమంది కార్పొరేటర్లు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. అయితే ప్రస్తుతం బిఆర్ఎస్కు మెజార్టీ సభ్యుల బలం ఉన్నప్పటికీ పార్టీ మారిన మేయర్, డిప్యూటీ మేయర్పై అవిశ్వాస తీర్మాణం పెట్టే అకాశం కూడా లేదు. నాలుగేళ్ల వరకు ఆఛాన్స్ లేకపోవడంతో బిఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రస్తుత మేయర్, డిప్యూటీ మేయర్పైనే ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో త్వరలో జరగభోయే సర్వసభ్య సమావేశంపై గులాబీ పెద్దలు ఎలాంటి సూచనలు చేస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

హుస్సేన్సాగర్లో " సెయిలింగ్ "పోటీలు షురూ

హైదరాబాద్,జూలై 2,ప్రభాతవార్త: హుస్సేన్ సాగర్లో " హైదరాబాద్ సెయిలింగ్ వీక్ " పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 7వ వరకు హుస్సేన్ సాగర్ నీటి అలలపై తెరచాప పడవలతో క్రీడాకారులు సందడి చేయనున్నారు. ఈమేరకు మంగళవారం జరిగిన ప్రారంభోత్సవంలో సెయిలింగ్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ జె.ఎస్ సిధాన ప్రారంభించారు. ఆప్టిమిస్ట్, లేసర్, ఒమెగా ,పికో, లేసర్ స్టాండర్డ్ వంటి ఐదురకాల ఒలంపిక్ కెటగిరీల్లో పోటీలు ఘనంగా నిర్వహిస్తునన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన వందమందికిపైగా క్రీడాకారులు బరిలో దిగారు. ఈసెయిలింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్లేయర్లు ఒలింపిక్స్కు ఆడే అవకాశం ఉండటంతో పెద్దఎత్తున క్రీడాకారులు పోటీ పడుతున్నారు. దీంతో నగరం నడిబొడ్డున ఈపోటీలు జరగుతుండటంతో వీటిని తిలకించేందుకు వందలాదిమంది జనం బారులు తీరుతున్నారు.

డెంగీ,మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించండి

-దోమల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి -అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చిత్రంలో డాక్టర్ వెంకటి, డాక్టర్ వద్మజ తదితరులు

హైదరాబాద్,జూలై 2,ప్రభాతవార్త:
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యాధులన నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశమందిరంలో నిర్వహించిన దోమల నియంత్రణ ,దోమల వల్ల సంక్రమించే వ్యాధుల నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలంలో డెంగ్యూ ,మలేరియా , విష జ్వరాలు ప్రభలకుండా వ్యాధుల నివారణపై జిహెచ్ఎంసి, వైద్యఆరోగ్యశాఖ నివారణ చర్యలు దృష్టిపెట్టి,ప్రజలకు అవగాహన కల్పించాన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండేందుకు అన్ని వైద్యఆరోగ్య కేంద్రాలల్లో వైద్య సౌకర్యాలు టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలల్లో ఏఏప్రాంతాల్లో డెంగీ కేసులు వస్తున్నాయో గుర్తించి వార్డ్, సర్కిల్, యుపిహెచ్సి వారిగా డాటా తీసుకుని ఆప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే ఎస్సీ,ఎస్టీ ,బిసి మైనార్టీ గురుకుల, రెసిడెన్షియల్ వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ..శానిటేషన్ బాగుండేలా వసతి గృహాల సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉన్నచోట అయిల్ బాల్స్ వేయాలని దీనివల్ల దోమల లార్వా ఆరికట్టవచ్చన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలల్లో డెంగ్యూ కేసులు ఎక్కువగా ప్రభలే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా ప్రతిపట్టణ ఆరోగ్యకేంద్రం, బస్తీ దవఖానాలల్లో అన్ని రకాల మందులు సరిపడా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్ సిబ్బంది, వైద్యులు ప్రివెన్షన్ సర్వే, టెస్టింగ్, ట్రీట్మెంట్పై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని తెలిపారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చిన ఫేషెంట్లు ఎవరైనా డెంగ్యూ పాజిటివ్ వస్తే తప్పకుండా వ్యాధి నిర్దారణ చేసి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి గానీ, మలేరియా అధికారికి గానీ తెలియజేయాలని, చేయని పక్షంలో క్లినికల్ స్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే డయాగ్నోస్టిక్ సెంటర్లు ల్యాబ్లకు వైద్యపరీక్షలకు వచ్చే వారి అడ్రస్, మొబైల్ నెంబర్ తప్పకుండా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, జిహెచ్ఎంసి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, ఛీఫ్ ఎంటమాలజీస్ట్ రాంబాబు, డిస్టిక్ సర్వేలైన్స్ ఆఫీసర్ డాక్టర్ హర్ష, ఇంచార్జ్ డిఎంహో నిరంజన్ పాల్గొన్నారు.

రెవిన్యూ విధులకు ' చెయ్యి' అడ్డు

-ప్రభుత్వ స్థలంలోని నిర్మాణల కూల్చివేతల్లో హైడ్రామా
-రెవిన్యూ అధికారులపై దాడికి యత్నం
-కూల్చివేతలను అడ్డుకున్న హస్తం నేతలు
-తప్పనిసరిగా చర్యలు చేపడతాం : తహాసీల్దార్ సయ్యద్ మతీన్

(వార్త ప్రభావం)

దుండిగల్, జులై 2 ప్రభాతవార్త: అధికారులు బాధ్యతాయుతంగా పని చేసేలా చూడాల్సిన అధికార పార్టీ నాయకులే వారి విధులను అడ్డుకుంటున్నారు. విధులకు ఆటంకం కలిగిస్తున్న వారికి వత్తాసు పలుకు అధికారులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి పరిధి సర్వేనంబర్ 156లోని ప్రభుత్వ స్థలంలో ' ప్రభుత్వ స్థలంలో పక్కా నిర్మాణాలు' అనే పేరుతో ఈనెల 1న ప్రభాత వార్తలో వచ్చిన కథనానికి రెవిన్యూ అధికారులు స్పందించారు. మంగళవారం సర్వేనంబర్ 156లోని ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగించేందుకు తహాసీల్దార్ సయ్యద్ మతీన్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళారు. కూల్చివేతలు ప్రారంభించడంతో నిర్మాణదారులు వారితో వాగ్వివాదానికి దిగారు. జెసిబికి అడ్డంగా నిలబడి మేము మున్సిపల్ నుండి అనుమతులు తీసుకున్నాము కూల్చాదానికి మీరేవరు అంటూ నానా హంగామ చేశారు. అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకోని కూల్చివేతలు జరగకుండా అధికారులను వెనక్కి పంపారు.

హైడ్రామా...ఆర్ఐపై దాడికి యత్నం...

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలను తొలగించేందుకు వెళ్ళిన అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. కూల్చివేతలు ఉన్నట్లు కిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న నిర్మాణదారులు ప్రణాళిక బద్దంగా వారిని ఎదుర్కోనేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. కూల్చివేతలు ప్రారంభించగానే ఒక్కసారిగా పదుల సంఖ్యలో అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. ఒకరు జేసిబి అడ్డంగా పడుకొని అధికారులపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా పెట్రోల్ మీద పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని హైడ్రామకు తెరలేపారు. కొందరూ కూల్చివేతలు ఏలా జరుపుతావంటూ గిర్దావర్ ప్రదీప్పై దాడికి యత్నించారు.

కూల్చివేతలు చేయద్దంటూ అధికార పార్టీ నాయకుల హుకుం....

సర్వేనంబర్ 156లోని ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న నిర్మాణాలపై రెవిన్యూ అధికారులు చర్యలు చేపడుతున్న విషయం తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అక్కడి చేరుకున్నారు. ఎటువంటి కూల్చివేతలు జరపవద్దు, మేము ఉన్నతాధికారులతో మాట్లాడుతాం, వెంటనే ఇక్కడి నుండి వెళ్ళిపోవాలంటూ అధికారులకు హుకుం జారీ చేశారు. అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారికి వత్తాసు పలుకుతూ అధికారులపై మండపడడం, విధులు నిర్వర్తించకుండా ఒత్తిళ్ళకు గురి చేయడం గత ప్రభుత్వాలను గుర్తు చేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న అధికారులకు సహకరించాల్సిన హస్తం నేతలు వారిపై దుర్భషలాడుతూ, దాడికి యత్నించిన వారికి అండగా నిలవడం చర్చనీయాంశంగా మారింది.

జెసిబితో కూల్చివేతలు చేస్తున్న దృశ్యం

జెసిబికి అడ్డుగా పడుకుంటున్న నిర్మాణదారులు

తప్పనిసరిగా చర్యలు ఉంటాయి..

దాడికి యత్నించిన వారిపై ఫిర్యాదు : తహాసీల్దార్ సయ్యద్ మతీన్

ఇదే విషయమై తహాసల్దార్ సయ్యద్ మతీన్ను ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరగా ఈవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టేందుకు వెళ్ళగా మా విధులకు ఆంటకం కలిగించడంతో నిర్మాణదారులు మహిళలతో వచ్చి వాగ్వివాదానికి దిగి జెసిబి అడ్డుగా నిలడ్డారు. పోలీసుబందోబస్తు కోరగా మరో చోట బందోబస్తులో ఉండడంతో సరియైన సిబ్బందిని సమకూర్చలేకపోవడంతో కూల్చివేతలు నిలుపుదల చేశాము. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తాము. పూర్తిస్థాయి బందోబస్తు మధ్య తప్పనిసరిగా చర్యలు చేపడుతామ. అదే విధంగా మా సిబ్బందిపై దాడికి యత్నించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాము.

చిట్టీల పేరుతో ప్రజలకు కుచ్చుటోపి...

-రూ.20 కోట్లతో పరారైన వ్యాపారి

హయత్నగర్, జూలై 2 ప్రభాతవార్త:
అధిక వడ్డీ ఆశచూపి ప్రజన నమ్మకాన్ని వమ్ముచేస్తూ వారినెత్తిన కుచ్చుటోపీ పెట్టి 20 కోట్లకు పైగా డబ్బులు వసూ లు చేసిన చిట్టీల వ్యాపారి పరారైన సంఘటన హయత్నగర్ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు... నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన చిట్టెటి మధుసూధన్రెడ్డి కొంత కాలంగా హయత్నగర్ రాజరాజేశ్వరి కాలనీలో కుటుంబతో ఉంటున్నాడు. అతను ప్రైవేటు కళాశాలలో లెక్చరర్గా పని చేస్తు న్నాడు. కాలనీవాసులు, కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్ప డిన పరిచయాలను పెట్టుబడిగా పెట్టి చిట్టీల వ్యాపారం చేస్తూ డబ్బులను వడ్డీలకు నడపసాగాడు. ప్రారంభంలో వడ్డీలను సకాలంలో చెల్లించడంతో నమ్మకంతో చాలా మంది అతనికి డబ్బులను అప్పుగా ఇచ్చారు. ఇక చిట్టీలను కూడా పెద్దఎత్తున నడిపాడు. దాదాపు 20 కోట్లకు పైగా డబ్బును ప్రజల నుంచి వసూలు చేశాడు. ఈ క్రమంలో ఇటీవల అతను కన్పించకుండా పోయాడు. అనుమానంతో ఇంటికి వచ్చిన బాధితులు అతను ఇల్లు ఖాళీ చేసినట్లుగా తెలుసుకుని మోసపోయినట్లుగా నిర్ధారించుకున్నారు. లబోదిబో మంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

వాడని కొత్త క్రెడిట్ కార్డు ద్వారా మోసం

-పోస్ట్లో వచ్చిన వెంటనే రూ.1లక్ష దోపిడీ

హైదరాబాద్, జూలై 2, ప్రభాతవార్త:
వాడని కొత్త క్రెడిట్ కార్డు ద్వారా మోసానికి పాల్పడిన సైబర్ దొంగలు, యాక్టివేట్ అయిన వెంటనే ఖాతాదా రుడి కార్డు నుంచి డబ్బు దోపిడీ చేశారు. నగర సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, ప్రైవేటు సంస్థలో పని చేస్తున్న హైదరాబాద్ వాసి(30) ఫ్లిప్కార్ట్ యాక్సిస్బ్యాంక్ క్రెడిట్ కార్డుని అప్లై చేయగా, అతడి ఇంటికి డెలివరీ చేయబడింది. అనంతరం దానిని యాక్టివేట్ చేశాక మూడు విడతల్లో రూ.1,14,259 నగదు తీసివేయబడ్డాయి. ఆ క్రెడిట్ కార్డును సదరు ఖాతాదారుడు ఒక్కసారి కూడా వాడకపోవడం కొసమెరుపు. బాధితుడు పెట్టుకున్న పిన్ నెంబర్ను కూడా ఎవరికీ చెప్పలేదు. అంతే కాకుండా, అతడికి ఎటువంటి ఓటీపీ గానీ, నగదు బదిలీ సందేశం గానీ రాలేదు. దాంతో యాక్సిస్ బ్యాంకు యాజమాన్యానికి సమాచారం అందించి తన క్రెడిట్ కార్డుని బ్లాక్ చేయించిన బాధితుడు, సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిం చాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, చేయని లావాదేవీ ఎలా సంభవించిందనే కోణంలో యాక్సిస్ బ్యాంకు ద్వారా దర్యాప్తు చేపట్టారు. ఆశ్చర్యకరమైన ఇటువంటి సైబర్ దొంగతనాలు చోటు చేసుకున్నప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 కి ఫోన్ చేసి సమాచారం అంది స్తే సత్ఫలితాలు పొందవచ్చని సూచించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య..

మూసాపేట, జులై 2, ప్రభాతవార్త
ఆర్థిక ఇబ్బందులు తాలలేక ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిలాన్ల వీరలపాడు మండలం, జుజ్జూరు గ్రామానికి చెందిన కొత్త వెంకట భాను శంకర్ సాయి రాం చౌదరి (28) కెపిహెచ్బి కాలనీ మూడవ ఫేస్లోని ఎంఐజి 9 ప్లాట్లో గత ఏడాదికాలంగా స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. తోటి స్నేహితులు డెలివరీ బాయ్లుగా పనిచేస్తున్నారు. కోవిడ్ సమయంలో ఆర్థిక సమస్యలు రావటంతో అప్పటి నుంచి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో తను నివాసం ఉంటున్న గదిలో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న కెపిహెచ్బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూగజీవులపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

కంటోన్మెంట్,జూలై 2 ప్రభాతవార్త:
గంజాయి మత్తులో ఓ యువకుడు మూగ జీవులైన మూడు ఆవులపై బ్లేడ్,కట్టర్లతో దాడి చేయగా ఆవులు తీవ్రగాయాలపాలైయ్యాయి. స్థానికులు ఫిర్యాదు మేరకు కారా ్గన పోలీస్లు దాడికి పాల్పడిన నిందితున్ని అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ రామకిష్ణ తెలిపిన వివరాల ప్రకారం కాకగూడ ప్రాంతానికి చెందిన గుంటి హరిశ్ (23), ఓ టెంట్హౌజ్లో కూలీగా పనిచేస్తున్నాడు. పనిలేని సమయంలో జులాయిగా తిరుగుతూ గంజాయికి అలవాటు పడ్డాడు. కాకగూడలోని హన్మాన్ దేవాలయం ముందు మూడు ఆవులు నిద్రిస్తున్నాయి. తాగిన మత్తులో హరిశ్ నిద్రిస్తున్న ఆవులపై బ్లేడ్,కట్టర్లతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. చికిత ్సనిమిత్తం బోయిగూడలోని వెటర్నరి ఆసుపత్రి కి తరలించారు. సీసీ కెమరాల ఆధారాలతో నిందితున్ని గుర్తించి అరెస్టు చేశారు.ఈ కేసును కార్కాన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్

-మెట్రోలో అడ్వాన్స్డ్ టికెటింగ్ విధానం
-విదేశాల్లో మాదిరిగానే ఓపెన్ లూప్ టికెటింగ్ సిస్టమ్

హైదరాబాద్, జూలై 2, ప్రభాతవార్త
హైదరాబాద్ మెట్రోలో అడ్వాన్స్డ్ టికెటింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైల్ కంపెనీ. విదేశాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా ఓపెన్లూప్ టికెటింగ్ సిస్టమ్ (ఓటీఎస్)ను ప్రవేశపెట్టబోతోంది. ఈ విధానంలో మెట్రో రైలు ఎక్కే ముందు టికెట్ కొనాల్సిన పనిలేదు. దిగిన తర్వాత ప్రయాణించిన దూరాన్ని బట్టి ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త పాలసీని ప్రవేశపెట్టాలని మెట్రో రైల్ యోచిస్తోంది. అందుబాటులో ఉండే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. ఇటీవల ప్రజా రవాణా టిక్కెట్లు, చెల్లింపు పద్ధతుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. మెట్రోలో కౌంటర్లలో సిబ్బంది విక్రయించే టిక్కెట్ల నుంచి..టికెట్ వెండింగ్ మెషీన్ల ద్వారా టిక్కెట్లు పొందడం, స్మార్ట్ కార్డులు, మొబైల్ల నుంచి వాట్సాప్లో టికెట్లు పొందడం, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టమ్ల ద్వారా అనుమతించడం వంటివి ఇప్పటి వరకు చూశారు.ఇక నుంచి ఓటీఎస్ను ప్రవేశపట్టి ప్రయాణికులకు టెన్షన్ లేకుండా ప్రయాణానికి తెరలేపనుంది. ఎందుకంటే హడావుడిగా గమ్యస్థానానికి చేరుకునే వారికి మెట్రో వద్ద టికెట్ తీసుకునేందుకు క్యూలైన్లో వెయిటింగ్ చేయాల్సి వస్తుంది. దీంతో త్వరగా గమ్యస్థానానికి వెళ్లాల్సిన వారు క్యూ లైన్లో వెయిటింగ్ చేయడం ద్వారా ఆలస్యం అవుతుంది. ఇది గమనించిన మెట్రో సంస్థ ప్రయాణికులు వెయిటింగ్ చేయాల్సిన పనిలేకుండా దిగిన తర్వాత టికెట్ తీసుకునే వెసులుబాటు కల్పించే అవకాశానిన ఓటీఎస్ ద్వారా త్వరలో తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తుంది. దీంతో మెట్రో ప్రయాణికులకు ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి.

మైనర్లకు వాహనాలు ఇస్తే జైలుకే

-టిటిఐ ఎసిపి శంకరరాజు

బేగంపేట జులై 2,ప్రభాతవార్త
విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని,జీబ్రా క్రాసింగ్ ల వద్ద మాత్రమే రోడ్డు దాటాలని,బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు.మంగళవారం బేగంపేట టీటీఐ లో తిరుమలగిరి మహబోధి విద్యాలయం విద్యార్థులకు బేగంపేట టీటీఐలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టీటీఐ ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ తల్లి దండ్రులు చిన్నారులను పాఠశాలలకు తీసుకు వెళ్తున్న సమయంలో తప్పకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.వారి చేతిని పట్టుకోవాలని,రోడ్డు దాటే సమయంలో ఇరువైపులా వాహనాల రాక పోకలను గమనించిన తర్వాత మాత్రమే రోడ్డు దాటాలన్నారు.అలాగే మైనర్లకు వాహనాలను ఇవ్వారాదని,ఎవరైనా అలా ఇచ్చినట్లైతే వారు జైలుకు వెళ్లడం భాయమని ఆయన వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100మంది విద్యార్థులు ప్రిన్సిపాల్ నాగ భవాని,వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, జూలై 2 ప్రభాతవార్తః
సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులందరికి వివిధ సంక్షేమ పథకాలు లభించేలా కృషి చేస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫల్మండి, బౌద్ధనగర్ డివిజన్లకు చెందిన సుమారు 155 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులను మంగళవారం మధురానగర్ కమ్యూనిటీ హాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు వీలైనంత తొందరగా వారికి లభించాల్సిన ప్రయోజనాలు అందించేలా అధికార యంత్రంగం ఏర్పాట్లు జరపాలని పద్మారావుగౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామలహేమ, కంది శైలజ, రాసూరి సునీత, ప్రసన్నలక్ష్మీ, తీగుల్ల రామేశ్వర్గౌడ్, మారేడ్పల్లి తహసీల్దార్ అశోక్, ముషీరాబాద్ తహసీల్దార్ గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నేతలు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్కుమార్, అభిషేక్ ఇతర నేతలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, జూలై 2, ప్రభాతవార్త:

తెలంగాణా వ్యాప్తంగా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల న్నింటినీ భర్తీ చేసి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ తెలంగాణ వచ్చింది, ఉద్యోగం వస్తుందని ఎదురుచూసిన లక్షలాది మంది నిరుద్యోగులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని, అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి, కాంగ్రెస్‌కు పట్టం కట్టారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి మీనమేషాలు లెక్కిస్తూ ఉండటంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశా నస్పృహలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం తక్షణమే స్పందించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాల ని, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగా సంఖ్య పెంచాలని, నిరుద్యోగ భృతి 7 నెలల బకాయిలను చెల్లించాలని గురుకుల టీచర్ల పోస్టులు, బ్యాక్‌లాగ్ పోస్టులు పెట్టకూడదని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన మెగా డీఎస్సీ ని ప్రకటించా లని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, ఓ.వెంకటేష్ చౌదరి, శ్యాంసుందర్, బి.రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి దిష్టి బొమ్మ దగ్ధం

ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న వ్యాపారులు

అల్వాల్, జూలై 2 ప్రభాతవార్త:

రోడ్డు వెడల్పు పేరుతో చిరు వ్యాపారులకు నష్ట కలిగించే విధంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని చిరు వ్యాపారులు మంగళవారం ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఓల్డ్ అల్వాల్ చౌరస్తా వద్ద రోడ్డు ఎక్కిన వ్యాపారులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అల్వాల్ పట్టణం లో సంవత్సరాలు కాలంగా రోడ్డు పక్కగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంభాలను పోషించుకుంటున్నామని ఎమ్మెల్యే వ్యవహారశైలి కారణంగా రోడ్డును పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ బూచీని తమపై రుద్ద వద్దని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా వ్యాపారాలు చేసుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే తక్ష ణం తన చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు అంజయ్య గౌడ్, బాబురావు, వేణు గౌడ్, విష్ణు, శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ కోట శ్రీజగదాంబిక మహంకాళి దేవాలయ చైర్మన్‌గా అరవింద్ మహేష్ కుమార్

మెహిదీపట్నం, జులై 02, ప్రభాతవార్త :

చారిత్రాత్మక గోల్కొండ కోట శ్రీజగదాంబిక మహంకాళి దేవాలయ చైర్మన్‌గా కె.అరవింద్ మహేష్ కుమార్ నియమి తులైనారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ దేవాదాయశాఖ కమిషనర్ 14 మంది సభ్యులతో కూడిన బోనాల ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేసి ఉత్తర్వులను జారీ చేశారు. సభ్యులం దరు కె.అరవింద్ మహేష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బోనాల ఉత్సవాల కమిటీ సభ్యులుగా కె.చంటిబాబు, పి.శోభారాణిపాండే, గోపిరెడ్డి నర్సింహారెడ్డి, ఎన్.శ్రీకాంత్, కె.రాధిక, జె.రాకేష్, బి.క్రిష్ణమూర్తి, సి.నవీన్‌కుమార్, ఎ.అనీల్ కుమార్ యాదవ్, జి.నరేష్‌కుమార్, జి.నరేందర్‌రెడ్డి, ఎ.సం తోష్‌కుమార్, ఎం.రేణుకలు నియమితులైనారు. ఈ సందర్భం గా చైర్మన్ కె.అరవింద్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. చారిత్రాత్మక గోల్కొండ కోట ఆషాడమాస బోనాల ఉత్సవాలను ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు. ఈనెల 07న బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతుండడంతో అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండ తగు చర్యలు తీసుకుంటామన్నారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులతో కార్పొరేటర్ సమావేశం

యూసుఫ్‌గూడ, జూలై 02, ప్రభాతవార్త :

వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని బస్తీల కాలనీలలో వీధి దీపాల పరిస్థితి ఆధ్వానంగా తయారయిందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో సంబంధిత అధికారులతో మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మధురానగర్ వెంగళరావునగర్, కళ్యాణ్‌నగర్, సిద్దార్థనగర్ ప్రాంతాలలో వీధి దీపాల పరిస్థితి ఆధ్వానంగా ఉందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఈఈ మల్లిఖార్జున్, రాజేష్, బాలరాజు, చంటి, మధురానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడె సాంబశివరావు, సత్యనారాయణ రాజు, వెంగళ రావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ పంపిణీ

యూసుఫ్‌గూడ, జూలై 02, ప్రభాతవార్త :

రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ కమలానగర్ బస్తీలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళల్లో పంపిణీ చేసిన వారిలో దాదాపు 44మంది అర్హులైన లబ్దిదారులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు రాలేదని చాలారోజులుగా వేచి చూడటంతో సమస్యలను స్థానిక కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన ఉన్నత అధికారులతో మాట్లాడి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరగా మంగళవారం ఖైరతాబాద్ తహశీల్దార్ నయిముద్దీన్, ఆర్ఐ కిరణ్‌లు కమలానగర్‌లోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద లబ్దిదారులతో సర్వే నిర్వహించారు.ఎవరైతే అర్హులైన లబ్దిదారులు ఉన్నారో వారిని గుర్తించి వారికి ఇళ్ళు ఇచ్చే విధంగా పూర్తి సమాచారం సేకరించి కలెక్టర్‌కు పంపించి వారి ఆదేశాల మేరకు త్వరలోనే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మోసపోతున్న నిరుద్యోగులు

కొత్తూర్, జూలై 2, ప్రభాతవార్త :

నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నా రనేది జగమెరిగిన సత్యం అని బీజేవైఎం నేతలు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర యువమోర్చా పిలుపుమేరకు కొత్తూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు మంగలి రమేష్, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజుచారి ఆధ్వ ర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణలో జరుగుతున్న అన్యాయాన్ని లిఖితపూర్వకంగా రాసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తునే ఉంది. ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహి స్తుంది. ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తహసీల్దార్‌ని తీసుకెళ్లా మని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిపై చేయాలి. గ్రూప్=2, గ్రూప్=3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదిలను పోస్టుపోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి. పోలీస్ కానిస్టేబుల్ నియమా కాల్లో అభ్యర్థులను అన్యాయం చేస్తున్న జీవో నెం.46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు అంబటి శ్రీశైలం, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీశైలం, బీజేవైఎం నాయకులు రణదీర్‌గౌడ్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ ప్రశాం త్‌శివ, గణేష్, బీజేపీ సీనియర్ నాయకులు భావండ్ల మాణిక్యం, గణేష్ దాసరి, శ్రీశైలం, మల్లేష్, బీజేపీ జనరల్ సెక్రటరీ కుమార్, బీజేపీ నాయకులు తదిత రులు ఉన్నారు.

రేపటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఘట్‌కేసర్, జూలై 2, ప్రభాతవార్త:

నీట్, నెట్ పేపర్ లీకేజీలను నిరసిస్తూ ఈనెల 4న తలపెట్టిన కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, ఉపాధ్యక్షులు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్‌లు విలేకరు లతో మాట్లాడుతూ నీట్ పరీక్ష, నెట్ పరీక్షలను రద్దు చేసి రీఎక్షామ్ నిర్వహిం చాలని, ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలనే డిమాండ్‌తో గురువారం దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో విద్యాసం స్థల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నీట్ పరీక్ష లీకేజీల అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుండగా జాతీయ స్థాయిలో నిర్వహించిన యుజీసీ-ఎన్ఇటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది యుజీజీ-ఎన్ఇటి పరీక్ష లో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, యుజిసి-ఎన్ఇటి రద్దు చేయడం వెనక అవకతవకలను మరిపించడం కోసమే అనే అనుమానాలు కల్గుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షల కుంభకోణాలకు భాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహిణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా నుంచి ఇప్పటి వరకు విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు నిర్భంధాలు, యూనివర్సిటీ స్వేచ్ఛ వక్రీకరణ, ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఈనెల 4 నజరిగే బంద్‌ను విజయవంతం చేసేందుకు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం సహకరించి స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరారు. ఈసమావేశంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

-బిజెవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

అత్తాపూర్ జూలై2,ప్రభాతవార్త : నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు.మంగళవారం బిజెవైఎం ఆధ్వర్యంలో కిరణ్ చారి అధ్యక్షతన నిరుద్యోగ సమస్యలపై రాజేంద్రనగర్ ఎఆర్ఓ కార్యాలయంలో తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అదజేశారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్న ఇప్పటి వర కు నిరుద్యోగుల సమస్యలను తీర్చడం లేదని వాపోయారు.ఎన్నికల ముందు నిరు ద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఇంత వరకు దాని గురించి నోరు మొదపడం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహ రించిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు.నిరుద్యోగుల సమ స్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.త్వరగా నిరుద్యోగులకు జాబ్‌లు విడుదల చేయాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళ నలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లే ష్,విజయ్,డివిజన్ అధ్యక్షుడు రాకేష్,బిజెవైఎం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయినాథ స్వామి ప్రథమ వార్షికోత్సవం

-వైభవంగా సాగిన పూజ కార్యక్రమాలు

అత్తాపూర్ జూలై2,ప్రభాతవార్త : మహ గణపతి పూర్వక శ్రీ గురుదత్తాత్రేయ సహిత శ్రీ సాయినాథ స్వామి వార్ల ప్రథమ వార్షికోత్సం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉప్పర్‌పల్లిలోని మహ గణపతి పూర్వక శ్రీ గురుదత్తాత్రేయ సహిత శ్రీ సాయిసాథ స్వామి వార్ల ప్రథమ వార్షికోత్సవాన్ని ఉదయం 6 : 30గంటలకు మంగళ వాహిద్యములు ఉదయం 7 గంటలకు స్వామివార్ల పంచామృత అభిషేకం అష్టోత్తర కలశభిషేకం ,ఉద యం 9 గంటల నుండి 10 : 30 వరకు స్వామివార్ల మాలమంత్ర హోమాలు ,పూర్ణా హుతి,ఉదయం 10 : 45 నుండి 12 వరకు స్వామివార్లకు పుష్పార్చన్న ,నివేదన హారతి ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేత ఇంద్రపాల్ రెడ్డితో పాటు వివిధ పార్టీ నాయకులు,భక్తులు పెద్ద ఎతున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశిస్సు లు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో లోక్‌దళ్ పార్టీని బలోపేతం చేస్తాం

సైఫాబాద్, జులై 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో భారత జాతీయ లోక్‌దళ్ పార్టీని బలోపేతం చేస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు చెప్పారు. ఇప్పటికే కొన్ని జిల్లాలకు కమిటీలను వేయడం జరిగిందన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించా రు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుర్ర రామన్న, ఆది చంద్రమౌళి, షేక్ అస్లాం షరీఫ్, సతీష్‌మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా విప్లవదత్ శుక్లా, గోవర్ధన్‌ముదిరాజ్, మెదక్ జిల్లా అధ్యక్షుడిగా విజయ్‌కుమార్, వరంగల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి సూర్యచందర్‌లను ఆయన నియమించారు.

విపత్తు కాలం సహకరించిన వారికి ధన్యవాదాలు : ఎంపిపి పద్మారెడ్డి

మాడ్గుల,జూన్02,ప్రభాతవార్త:-మండలంలో విపత్తు కాలంలో సహకా రం అదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఎంపీపీ పద్మారెడ్డి అన్నారు.నేటితో తమ పదవికాలం ముగుస్తుండడంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ పద్మారెడ్డి తన ఐదు సంవత్సరాల అనుభవాలన్ని పంచుకున్నారు.కరోనా కష్ట కాలంతో పాటు తన కష్టకాలంలో సహకారం అధించిన ప్రతిఒక్కరికి ధన్యవాదలు తెలిపారు.ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించారు. కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా ప్రజలల్లోనే ఉంటామన్నారు.తన తండ్రి స్వర్గీయ రుక్మరెడ్డి బాటలోనే నడుస్తామన్నారు.మాడ్గుల ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ తమ ఎంపీటీసీ పదవు ఉన్న లేకున్నా ప్రజల మద్యే ఉం టాం.కానీ తమకు వచ్చే నిధులు కూడ సర్పంచ్ తీర్మాణలు తీసుకోవడం బాగాలేదు అన్నారు.ఎంపీటీసీ ప్రజల ఓట్లతో గెలిచిన నమమాత్రంగా ఉండవలిసి వచ్చిందన్నారు.తమకు సహకరించిన అధికారులకు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఠాకూర్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి,నాయకులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కొండల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య,పులికంటి లక్ష్మయ్య,కాట్లయాదయ్యగౌడ్,ఓంప్రకాశ్‌రెడ్డి,యాదయ్యగౌడ్,జగ్‌పాల్‌రెడ్డి ,కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటిసి అనితల్లాల్లయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, జూలై 2, ప్రభాతవార్త : శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య ఐదేళ్ల పదవీకాలం ఈ నెల 5వ తేదీతో ముగుస్తున్నందున ఆమెను మర్యాదపూర్వకంగ శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి సన్మానించి అభి నందించారు. మంగళవారం మేడ్చల్ జడ్పీలో సర్వసభ్య సమావేశం తరువాత జడ్పీటిసి ఎం.అనితలాలయ్యను, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చం ద్రారెడ్డిలను సన్మానించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఐదేళ్ల పాటు శామీర్‌పేట మండల అభివృద్దికి కృషి చేయటానికి జడ్పీటిసి ఎం.అనిత లాలయ్య ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని,సేవలు అందిం చారని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయనతో పాటు అలియాబాద్ గ్రామ నాయకులు బాలేశ్, మరి కొందరు కూడ పాల్గొన్నారు.

బీమా చేయండి ధీమాగా ఉండండి

షాబాద్, జూలై 2, ప్రభాతవార్త : బీమా చేసుకుంటే కష్టకాలంలో ఆసరాగా నిలుస్తుందని శ్రీరామ్ జీవితబీమా షాద్‌నగర్ బాంచ్ డీఎం వేణుగోపాల్‌నాయుడు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని దామర్ల పల్లి గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డి మృతి చెందడంతో అతని భార్య లతకు శ్రీరామ్ ఇన్స్‌రెన్స్ కంపెనీ తరపున రూ.7,72,582 చెక్కును మంగళవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భీమా చేసుకుంటే కష్టకాలంలో అండగా ఉండేలా చూసుకో వాలన్నారు. బాధ్యతతో లబ్దిదారులకు భద్రత కల్పించేందుకు శ్రీరామ్ ఇన్స్‌రెన్స్ కంపెనీ కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరేష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ గణేష్, ఏజెంట్లు భాస్కర్, రమే ష్, శ్రీనివాస్‌గౌడ్, నందుచారి తదితరులు ఉన్నారు.

ఘనంగా సీతా రాముల వారి కళ్యాణం

మేడ్చల్, జులై 2. ప్రభాతవార్త ; మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది. గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించి సాంప్రదాయబద్దంగా ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్ర మంలో గ్రామ పెద్దలు బాలగిరి రాజయ్య ఇంటి నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొచ్చారు. గ్రామ ప్రజలు, భక్తులు స్వామి వారిని దర్శికుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డికి సన్మానం

మేడ్చల్, జులై 2. ప్రభాతవార్త ; మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డిని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సర్వసభ్య సమావేశం అనంతరం కార్యాలయం బయట జడ్పీ చైర్మన్‌తో పాటు జడ్పిటిసిలు హరివర్ధన్‌రెడ్డి, శైలజా విజయనందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలను కూడ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

చేవెళ్ల, జులై 2 ప్రభాతవార్త : నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, నియామకాలను వెంటనే చేపట్టాలని చేవెళ్ల మాజీ శాసన సభ్యులు కెఎస్.రత్నం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దా ర్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీ ల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడు తూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభు త్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని విమర్శించారు.

ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించింది

-టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, జులై 2, ప్రభాతవార్త

విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. హైదరాబాద్ రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణశాఖ భూములు 2500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేయగా, తెలంగాణ ప్రభుత్వానికి భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదలకు, తెలంగాణ అభివృద్ధి పటన్ల ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ శాఖ భూములు సాధించారనీ కంటోన్మెంట్‌ను మిలట్రీ పరిధి నుండి మినహాయింపు తెచ్చారన్నారు. తాజాగా స్మార్ట్ సిటీల కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగింపు సాధించారన్నారు. పదేళ్లలో కెసిఆర్ చేయలేనిది, ఆరు నెలల్లో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సాధించారని అన్నారు. పనిమంతుడికి, మాటల మాంత్రికుడికి తేడా ఇదేనని అన్నారు. అభివృద్ధి పటన్ల అంకితభావంతో కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం పనిచేస్తుందని, ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదం టూ విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహా లతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుందన్నారు. విపక్షాల విమర్శలకు ఆస్కారం లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జీడిమెట్ల, జులై 2, ప్రభాతవార్త

అమ్మవారిని కొలవడం ద్వారా మనం చేపట్టే ప్రతీ పనిలోనూ విజయం చేకూరుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మం

కంటోన్మెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ వార్డు 2 లో పర్యటిస్తూ ప్రజల నుంచి సమస్యలు తెల్సుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్.

బేగంపేట జులై 2,ప్రభాతవార్త

కంటోన్మెంట్ నియోజకవర్గం లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.మంగళవారం నియోజకవర్గం పరిధిలోని ఇందిరమ్మనగర్ పెద్ద రోడ్డు గల్లీ,నాగమ్మఆలయం ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కువ గా పేదలు నివసించే బస్తీలు ఉన్నాయని వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తానని ఆయన అన్నారు.ప్రతి బస్తీలో ఇదే విధమైన సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా అన్ని బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు లేకుండా చేసేందుకు నిపుణులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. గత ప్రభుత్వం స్టాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఇవ్వలేదని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నాలాల మీద దృష్టి సారించి కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరిస్తుందని శ్రీగణేష్ తెలియజేసారు.అన్ని బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నేతలు,మహిళా నాయకులు,బస్తీల వాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

-డిసికి బిజెపి నేతలు వినతి

డిసికి వినతి పత్రం అందిస్తున్న నేతలు

అల్వాల్, జూలై 2 ప్రభాతవార్త:

మచ్చబొల్లారంలో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలులో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని కోరుతూ మంగళవారం సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డికి బిజెపి నేతలు వినతి పత్రం అందించారు. జిల్లా బిసి మోర్చా ప్రచార కార్యదర్శి సుజాత అద్వర్యంలో నేతలు డిసిని కలిశారు. అంజనీపురి కాలనీ, సెలెక్ట్ టాకీసు, భరత్ నగర్ తదితర ప్రాంతాలులో రోడ్లు అసంపూర్తిగా నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని వారు డిసిని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు దండుగుల వెంకటేష్, మల్లిఖార్జున్ యాదవ్, ఆనంద్, యుగంధర్, ప్రదీప్, సాయి అజిత్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధే లక్ష్యం

-కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ

బీరప్ప ఆలయం వద్ద మురికి కాలువ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ వైస్ ప్రశిడెంట్ జె.రామకృష్ణ.

బేగంపేట జులై 2,ప్రభాతవార్త

కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి తమ లక్ష్యం అని కంటోన్మెంట్ వైస్ ప్రశిడెంట్ జె.రామకృష్ణ అన్నారు.మంగళవారం వార్డు 2 ఇందిరమ్మనగర్ లో బస్తీ బాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ నారాయణ్‌తో కల్సి కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ 40లక్షల తో బీరప్ప ఆలయం నుంచి నాగమ్మ ఆలయం వరకు భూగర్భ మురికి కాలువ నిర్మాణం కోసం చేసిన భూమి పూజ కార్యక్రమంలో రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో బస్తీ బాటలో భాగంగా బస్తీ వాసులకు మాట ఇచ్చిన ప్రకారం భూగర్భ మురికి కాలువ నిర్మాణం కోసం పనులు ప్రారంభించామని పేర్కొనారు. కంటోన్మెంట్ అభివృద్ధి కి అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నయా పైసా నిధులివ్వలేదని ఆయన ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న శ్రీగణేష్ ప్రభుత్వాన్ని ఒప్పించి కంటోన్మెంట్‌కు నిధులు తీసుకు రావాలని ఆయన కోరారు.

డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయండి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, జులై 2, ప్రభాతవార్త

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంటమాలజీ సిబ్బంది శానిటేషన్ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, జిహెచ్ఎంసి అధికారులతో కలలిసి కూకట్‌పల్లి హైటెన్షన్ రోడ్ వద్ద ఉన్న డ్రైనేజీ, రోడ్ల పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతఉూ వచ్చే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని ఎంటమాలజీ సిబ్బంది శానిటేషన్ పనులను, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని చెరువులలో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వల్ల దోమల సమస్య ఎక్కువ అవుతుందని అదేవిధంగా ఎంటమాలజీ విభాగంలో ఎక్కువ సిబ్బంది హాజరవుతున్నట్లు చూపెడుతూ పనులు చేయడంలో తక్కువ సిబ్బంది హాజరవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఏదో ఒక రోజు తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు రానున్న ఆషాఢ బోనాలను దృష్టిలో ఉంచుకుని దేవాలయాల వద్ద డ్రైనేజీ పనులను రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సమస్యలు ఎన్ని ఉన్నా వాటికి కావలసిన నిధుల కోసం ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వాటికి కావలసిన నిధులను జిల్లా మంత్రులను కలిసి తీసుకొస్తామని ఆలస్యం చేయకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు వాటర్‌వర్క్స్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారుఉలు, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రభాకర్, బొట్టువిష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎవిల్ నెవర్ విన్స్ పేరుతో పుస్తక రచన..

అబ్బుర పర్చిన 9వ తరగతి విద్యార్థి కేతన్ ప్రతిభ..

బేగంపేట జులై 2,ప్రభాతవార్త

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు తన మనసులో మొదలైన ఆలోచనకు పదును పెట్టిన 9వ తరగతి విద్యార్థి తంగెళ్ల కేతన్ రాజు రచన మీద ఉన్న మక్కువ తో ,,ఎవిల్ నెవర్ విన్స్,,అనే పుస్తకాన్ని రాసి అబ్బుర పర్చాడు. సుధామూర్తి రచనలు తనకు పుస్తకం రాయాలి అన్న స్ఫూర్తిని కలిగించాయని,ఇదే సమయంలో తల్లి దండ్రులు మల్లేశ్వరి,వెంకట నర్సింహారాజుల ప్రోత్సాహంతో ఈ పుస్తకాన్ని రాసానని కేతన్ వెల్లడించాడు.ఈ పుస్తకం ,,బ్రిబుక్స్,,అనే పోర్టల్ లో అందుబాటులో ఉందని,భవిష్యత్‌లో మరిన్ని ఉపయోగకరమైన పుస్తక రచనలు చేస్తానని వెల్లడించాడు.కేతన్ ప్రతిభను,అతన్ని ప్రోత్సహించిన తల్లి దండ్రులను పలువురు అభినందిస్తున్నారు.

వైభవంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక సంగీత సదస్సు

-గేయరచయిత డా. వడ్డేపల్లికృష్ణకు ఘనసత్కారం

డా. వడ్డేపల్లికృష్ణను ఘనంగా సత్కరిస్తున్న శ్రీనివాస్, భాస్కర్, లక్ష్మి, ఉపేంద్ర తదితర అతిథులు

రవీంద్రభారతి, జులై 2 ప్రభాతవార్త :

సుప్రసిద్ధ సినీనేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి, ఎస్‌పిబి ఇంటర్నేషనల్ మ్యూజిక్ అకాడమీ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఘనంగా ఎస్పీ స్మారక సంగీత సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక గాయకులచే ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సినీగీతాల సంగీత విభావరిని వీనుల విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గూడూరు శ్రీనివాస్, గంటి భాస్కర్, మోపర్తిలక్ష్మి, దామూగేదెల, చివుకుల ఉపేంద్ర తదితరులు ముందుగా ఎస్పీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి ప్రముఖ సినీగేయ రచయిత, దర్శకుడు డా. వడ్డేపల్లి కృష్ణను ఘనంగా సత్కరించగా మన అమెరికా తెలుగు సంఘం మాటా స్థాపకులు గనగోని శ్రీనివాస్, రాజేశ్వరి, బుర్రా ప్రవీణ్ గూడూరు తదితరులు శాలువా, పుష్పగుచ్ఛం అందించి ప్రశంసించారు. డా. వడ్డేపల్లి కృష్ణ తన స్పందనలో ఎస్పీబాలసుబ్రహ్మణ్యం తనతొలి, మలి గీతాన్ని సినిమాల్లో ఆలపించి మంచిపేరు తెచ్చారని, తన పరిశోధనా గ్రంథం తెలుగులో లలితగీతాలు ప్రచురణకు సహకారం అందించిన సౌజన్యశీలి అని కీర్తించి, ఆయన జయంతిన సత్కారం పొందడం ఆనందంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా నరేందర్

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 2 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అత్యంత కీలకమైన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా పి.నరేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా దాదాపు రెండు సంవత్సరాలు పని చేసిన పి.మధు సైబరాబాద్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.సైబరాబాద్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులునిర్వహించిన నరేందర్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా నియమితులయ్యారు.2004వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పి.నరేందర్ పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పని చేశారు.హైదరాబాద్ నగరంలో కీలకమైన పంజగుట్ట,సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లలో ఇన్‌స్పెక్టర్‌గా నరేందర్ విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రతల కోసం పరిరక్షణ కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నరేందర్‌ను పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

శ్రీ జగన్నాథ్ రథ యాత్రకు అన్ని ఏర్పాట్లు

-కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే,కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి,జిహెచ్ఎంసి అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 2 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు, బృందావన్ కాలనీలో జరగనున్న శ్రీ జగన్నాథ్ రథ యాత్రకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.ఉత్సవాల కమిటి ప్రతినిధులతో ఆయన ఆదివారం ఎంతో వైభవంగా నిర్వహించనున్న శ్రీ జగన్నాథ్ రథయాత్ర ఏర్పాటలను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ పూరి జగన్నాథ్ రథయాత్ర సందర్భంగా ఊరేగింపులు, అన్నదానాలు జరగనున్న సందర్భంగా జిహెచ్ఎంసి శానిటేషన్ అధికారులు యాత్ర కొనసాగే రహదారి పరిశుభ్రంగా ఉండేలా,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,మున్న సోరోజ్,గిరిధర్, శంకర్,ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి,అడికె శివ,మధుసూధన్‌రెడ్డి ,మాలతి,ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సామేష్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నూతన సిఐగా కస్ట్రో బాధ్యతలు

అత్తాపూర్ జూలై2,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ పోలిస్ స్టేషన్ నూతన సీఐగా కె.కస్ట్రో బాధ్యతలు చేపట్టారు.రాజేంద్రనగర్ సిఐగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర బాబు సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌కి బదిలి అయ్యారు.సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఎలక్షన్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్న కస్ట్రోను రాజేంద్రనగర్ సీఐగా బదిలీ చేయడంతో రాజేంద్రనగర్ సిఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

విజయవంతంగా ఉచిత గ్రాండ్ టెస్ట్

పరీక్షలను రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త:

అశోక్‌నగర్ ఆర్‌సి.రెడ్డి ఐఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రూప్-2 పరీక్షల కోసం సన్నద్దమవుతున్న విద్యార్థుల కోసం 'గ్రాండ్ టెస్ట్'ను మంళవారం నిర్వహించింది. ఆర్‌సి.రెడ్డి ఐఎఎస్ స్టడీ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్‌సి.రెడ్డి.కుమార్తె బి.హిమబిందు పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరిగాయి. అశోక్‌నగర్‌తో పాటు హిమాయత్ నగర్, దోమలగూడ తదితర శాఖలలో విజయవంతంగా ఈ పరీక్షలను నిర్వహించారు. తమ సంస్థలతో పాటు ఆన్‌లైన్‌లోనూ పరీక్షలు రాసిన వేలాది మంది అభ్యర్థులు మంచి ఫలితాలతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరీముఖ్యంగా ప్రస్తుతం తమ కేంద్రం ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1,2 పరీక్షలకు సంబంధించి అడ్మీషన్‌ల ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు.

పిల్లల్లో క్రమశిక్షణతో పాటు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించాలి

-ఇంటర్‌బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి

చిక్కడపల్లి, జూలై 2 ప్రభాతవార్త: పిల్లల్లో క్రమశిక్షణతో పాటు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించేందుకు విద్యా సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ఇంటర్మీడియట్ కమీషనరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓరియెంటేషన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్ప కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు చదుకోవడం అదృష్టంగా భావించాలని, ఇంత విశాలమైన కళాశాల హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడా లేదని, అనేక రకాల స్కిల్స్, డెవలప్‌మెంట్‌ప్రొగ్రామ్స్ ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజ, డైరెక్టర్ రిషికాంత్, కళాశాల సంయుక్త కార్యదర్శి రమణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.భారతి మాట్లాడుతూ తమ కళాశాలలో అనేక రకాలుగా విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, గత ఏడాది కళాశాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు రావడం జరిగిందన్నారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి స్థాపించిన ఈ విద్యా సంస్థ ఆయన ఆశయాల ప్రతిరూపం అని, ఎంతో మంది దేశం, ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో వివిధ హోదాలలో రాణిస్తున్నారన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చర్చాగోష్ఠి నిర్వహించి వారి మాటలతో, ఆటపాటలతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్‌బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజ, డైరెక్టర్ రిషికాంత్, కళాశాల సంయుక్త కార్యదర్శి రమణ తదితరులు

హామీలను నేరవేర్చడంలో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే

ఎర్రగడ్డ సుల్తాన్ నగర్‌లో సమస్యలపై శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్.

యూసుఫ్‌గూడ, జూలై 02, ప్రభాతవార్త :

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు.మంగళవారం ఎర్రగడ్డలోని సుల్తాన్‌నగర్‌లో శంషీర్ ఫంక్షన్‌లో సమస్యలపై శంఖారావం కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులతో కలిసి నిర్వహించారు.ఇందులో భాగంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో వివిధ రకాల సమస్యలతో వినతీ పత్రాలతో అధికారుల దృష్టికి, శాసన సభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో మంచినీటి సమస్య అధికంగా ఉందని నీటి సరఫరా విషయంలో మార్పులు చేయాలని, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్‌తో పాటు తులం బంగారం ఇవ్వడం లేదని అర్హులైన మహిళలకు రూ.2500లు ఇవ్వడం లేదని ఫించన్లు రావడం లేదని గ్యాస్, రేషన్‌కార్డులు, తదితర సమస్యలను వారిదృష్టికి తీసుకువచ్చారు.ఇప్పటివరకు తమ దృష్టికి వచ్చిన సమస్యలను తగిన విధంగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి తగ్గకుండా పూర్తి స్థాయిలో ప్రజలకు ధరిచేయాయని ప్రభుత్వం ప్రజలకు ఏ పథకం కూడా సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఎస్లావత్‌నాయక్, వాటర్ వర్క్స్ డి.జి.ఎమ్ వాహబ్, జిహెచ్ఎమ్‌సి ఈఈ రాజ్‌కుమార్, బాలానగర్ డిప్యూటి తహశీల్దార్ శ్రీనువాస్, అమీర్‌పేట్ ఆర్ఐ బాల్‌రాజ్, ఖైరతాబాద్ ఆర్ఐ గిరిధర్‌రావు, సివిల్ సప్లై సరస్వతి, శానిటైజర్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ్, ఎమ్‌డి షరీఫ్, షేక్ జావేద్, సయ్యద్ రసూల్, ఎమ్‌డి అజీమ్, కళ్యాణి, బాబ్‌జానీ, బాలు, రాము, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ : నాగపూర్ణ శ్రీనివాస్

నార్సింగి, జూలై 2 ప్రభాతవార్త :

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిలతో కలిసి పాఠశాలలో జరుగుతున్న ప్రహారీగోడ , మరుగుదొడ్లు, అంగన్‌వాడీ స్కూల్, కమ్యూనిటీ హాల్, బూల్కాపూర్ నాలాలను, పారిశుధ్యం పనులను కూడా నాగపూర్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. వరదలు వచ్చిన సమయంలో మ్యాన్‌హోళ్లు తెరిచి ఉంచకూడదని, ఒకవేళ తెరిచి ఉంచితే అక్కడే మున్సిపల్ శానిటరీ కార్మికుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరద నీటి ప్రవాహంలో తెరిచి ఉంచిన మ్యాన్ హోల్ కనిపించక చాలా మంది ప్రజలు గతంలో ప్రాణాలు కోల్పోయరని, అలాంటి ఘటనలు నార్సింగిలో జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు ప్రణాలికబద్దంగా పనులు చేపడుతున్నామని చైర్ పర్సన్ నాగపూర్ణ వివరించారు.

ఖానాపూర్‌లో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డిలు.

మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా మర్మాముల జహంగీర్

ముషీరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:

మాదిగ జర్నలిస్ట్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా ముషీరాబాద్ నియోజక వర్గంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మర్మాముల జహంగీర్ నియమితులయ్యారని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ప్రకటించారు. ఈమేరకు మంగళవారం భోలక్‌పూర్‌లో ఎంజీఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జహంగీర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు గండి కృష్ణమాదిగ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న జహంగీర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎంఆర్‌పీఎస్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు దశరథ్, నాయకులు రామకృష్ణ, శివకుమార్, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు నం.03/SE(H)/GHMC/2024-25/Recall, తేదీ: 28.06.2024
పనిపేరు: మరమ్మతు పనులు. అంచనా మొత్తం (రూ.లక్షల్లో) : 143.13. మొత్తం : 02 పనులు. బిడ్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు సమయం : ప్రారంభ తేది: 03.07.2024 సా.4.00గం. బిడ్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 11.07.2024 మ.3.30గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం.: సూపరింటెండింగ్ ఇంజినీర్ (హౌసింగ్) కార్యాలయం, GHMC, 2వ అంతస్తు, మున్సిపల్ బిల్డింగ్, పాతపా కళాభవనం, సికింద్రాబాద్-500003. ఏదైనా విచారణలకు సంప్రదించండి: శ్రీ ఆర్.ప్రవీణ్‌కుమార్, DY.EE(H) GHMC, సెల్‌నెం: 9000115395, ఇ-మెయిల్ id:se12bhkhousing@gmail.com. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.1390-PP/CL/Advt/1/2024-25 తేదీ:02.07.2024 సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (హౌసింగ్), GHMC.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం: 08/GHMC/KPC-24/EE/2024-25, తేదీ: 01.07.2024
పనిపేరు: బోనాలు పనులు. అంచనా మొత్తం/ECV: రూ.7.10 లక్షలు. బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేదీ, సమయం: 02.07.2024 ఉ.11.30గం., 05.07.2024 ఉ.11.30గం. అధికారి పేరు మరియు చిరునామా : శ్రీ డి.గోవర్ధన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్-24, సెల్ : 9154299633. తదుపరి వివరాలు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC.
DIPR.No.1392-PP/CL/Advt/1/2024-25 తేదీ: 02.07.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం & తేదీ: 04/DB/EE/GJRM/Circle-26/GHMC/2024-25 తేదీ: 02.07.2024
పనిపేరు: బోనాలు పండుగ కోసం రోడ్డు మరియు పరిసర ప్రాంతాలకు కంకర మరియు క్రషర్ స్టోన్ డస్ట్ ఏర్పాటు. అంచనా మొత్తం రూ.లక్షలలో : రూ.3.40 లక్షలు. ప్రారంభ తేదీలు మరియు సమయం: 03.07.2024 మ.3.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 06.07.2024, మ.3.30గం. EE పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం, సర్కిల్-26, GHMC, 9849906776. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.1425-PP/CL/Advt/1/2024-25 తేదీ: 02.07.2024 సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్, GHMC.

సివిల్ ఆప్షనల్ ఎంపికపై ఉచిత అవగాహన తరగతులు

చిక్కడపల్లి జూలై 2 ప్రభాతవార్త:

యూపిఎస్సీ-2025లో నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సన్నద్దమవుతున్న అభ్యర్థులకు అప్షనల్ ఎంపికపై జూన్ 30న ప్రారంభమైన ఉచిత అవగాహన తరగతులు ఈ నెల 6వ తేదీ వరకు అశోక్ నగర్ క్రిష్ణప్రదీ

సమస్యలపై నిర్లక్ష్యం తగదు : అధికారుల పని తీరుపై అగ్రహం

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, జూలై 2 ప్రభాతవార్త : వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిసి అంజనేయులు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3 కోట్లతో చిలుకా నగర్ స్మశానవాటిక మాడల్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రూ.కోటి 70 లక్షలతో నాలాలు పూడితతీత పనులు చేపట్టామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు చేసే విధంగా చూడాలని, పనుల తీసుకుని పనులుచేయని వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. ఒకే కాంట్రాక్టర్‌కు ఎక్కువ పనులు రాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, డ్రైనేజీలు, మురుగునీరు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాలుగు డివిజన్‌లలో మాన్‌సూన్‌టీమ్‌లు పనిచేస్తున్నాయని, ఒక్కో టీమ్‌లో నలుగురు సిబ్బందితోపాటు, పరికరాలు అందుబాటులో ఉంచుకున్నారని తెలిపారు. ఉప్పల్ నల్ల చెరువు వద్ద రూ.పది కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా బాక్స్ డ్రైన్ నిర్మాణంచేపడుతున్నామని,నాలావెంట పెన్సింగ్ వేయడంతోపాటు, మురుగు నీరు సులువుగావెళ్లేందుకు ఏర్పాట్లు, ఉప్పల్ భగాయత్‌లో కొత్త సబ్ రిజిస్టార్ నిర్మాణంతోపాటు, డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించేందుకు చర్యలు మంత్రులను కలువనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వంద పడకల ఆసుపత్రి పనులు స్థలం కారణంగా మరికొంత ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు.

అధికారులపై ఎమ్మెల్యే అగ్రహం..... ఉప్పల్ సర్కిల్ పరిధిలో చిన్న చిన్న నిర్మాణాల పట్ల అధికారులు ఉదాసీనంగా వ్యవహరించాలని, 50 గజాలలో ఇళ్లు నిర్మించుకున్న వారిని వదిలిపెట్టి బడా నిర్మాణాలు చేసే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా వందలాది నిర్మాణాలు చేస్తున్నారని, దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనికి టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటరమణ తనకు రాతపూర్వకంగా ఆదేశాలు ఇవ్వలేదని చెప్పడంతో ఆయనపై అగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసికి ఆదాయం రాకుండా అడ్డుపడుతున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఎడిఇ బాలకృష్ణ, టౌన్‌ప్లానింగ్ ఎసిపి వెంకటరమణ, ఆర్‌అండ్‌బి ఇంజనీర్ సరిత, డిఇ నిఖిల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ అరుణ

కార్పొరేటర్ అరుణకు వినతి పత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

మలక్‌పేట, జూలై 2 ప్రభాతవార్త: కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారంరాత్రి డివిజన్ పరిధిలోని ఎల్‌బిహెచ్ కాలనీ పార్కు కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్‌బిహెచ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మం, సలహాదారుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షుడు వెంకటిరెడ్డి, స్టోర్స్ సెక్రటరీ ముజ్జులు కార్పొరేటర్ అరుణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కులలో విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌లోని సమస్యలను తెలుసుకోవడంకోసం నిత్యం అధికారులతో కలిసి పర్యటిస్తున్నట్లు వివరించారు.

ఈనెల 23న రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

హయత్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: హయత్‌నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణ తల్లి మహోత్సవం ఈనెల 23న జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు మంగళవారం కళ్యాణోత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎర్రరవీందర్, పారంద స్వామి, పిట్టల జంగం, నాగభూషణం, శ్రీనివాస్, నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పాండాల శ్రీధర్ పాల్గొన్నారు.

కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

వినతి పత్రాలు సమర్పించిన గడ్డం వెంకటేశ్, తిమ్మని గిరీష్ తదితరులు

సరూర్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: బాలాపూర్ మండలంలోని బాలాపూర్ గ్రామ రెవెన్యూ పరిధి కిందకు వచ్చే సర్వే నెంబర్ నెంబర్ 74లో అక్రమణలకు గురవుతున్న కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామానికి చెందిన పలువురు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, బాలాపూర్ తహశీల్దార్‌లను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 74లో నున్న ప్రభుత్వ భూమిలో దాదాపు 2.5 ఎకరాల భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ కబ్జా ప్రయత్నాలపై గతంలో తాము గతంలోని ఎమ్మార్వోలకు ఫిర్యాద చేయడం జరిగిందని వారు వెల్లడించారు. అప్పట్లో సర్వే చేసి ప్రభుత్వ భూమి అని నిర్ధారించిన తర్వాత బోర్డును పాతారనీ అయితే బోర్డును తొలగించి ప్రభుత్వ భూమిలో ప్రహరీగోడను నిర్మిస్తూ ఆక్రమించడానికి కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని వారు వివరించారు. ఈ మేరకు తక్షణమే నిర్మాణ పనులు నిలిపి వేసి కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి గడ్డం వెంకటేశ్, బాలాపూర్ మాజీ వార్డు సభ్యుడు కొప్పుల రాజు, నాయకులు తిమ్మని గిరీష్, నీరుడు శ్రీరాములు, బొర్ర రవి, పి.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. కోటి 3 లక్షలతో బాక్స్ నిర్మాణ పనులు : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, జూలై 2 ప్రభాతవార్త: ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ బిజేఆర్ నగర్‌లో కోటి 3 లక్షలతో నిర్మించనున్న బాక్స్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని నెలకొన్న ప్రధాన సమస్యలను దశలవారిగా పూర్తి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లొక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్,నాయకులు డివిజన్ అధ్యక్షుడు ఉమేష్‌సింగ్, సత్య మూర్తి, బాబు, సత్యనారాయణ, బికే.శ్రీనివాస్, సంపత్‌రావు, బ్రహ్మయ్య, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన : శ్రావణ్

సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్..

నేరెడ్‌మెట్, జూలై 2 ప్రభాతవార్త: డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో రూ. 15లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ శ్రావణ్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యమైన వస్తువులను వినియోగించాలన్నారు. పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ దీపక్, రమేష్, మూర్తి,హనుమాన్, వేణు, రవి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ పన్నాల

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల తదితరులు

నాచారం, జూలై 2 ప్రభాతవార్త: వర్షాకాలంలో సానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సూచించారు. మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు డా.వెంకటరమణ, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు సిబ్బందితో మంగళవారం కార్పొరేటర్ వర్షాకాలం నేపథ్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో చెత్తను వేసే ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ లక్ష్మి, స్వప్న, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్‌పెక్టర్‌ను బదిలీ చేయాలని వినతి

సరూర్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ నగర పంచాయతీ/ మున్సిపాలిటీగా ఏర్పడినప్పటినుండి సుమారు పది సంవత్సరాలుగా సానిటరీ ఇన్స్ పెక్టర్‌గా పని చేస్తున్న యాదగిరిని బదిలీ చేయాలని బిజెవైఎం నాయకులు మంగళవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరి వేరే ప్రాంతానికి బదిలీ అయినా కొందరు నాయకుల అండదండలతో ఇక్కడే పని చేస్తూ వారికి అనుకూలంగా ఉంటున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయనను బదిలీ చేసి కొత్తగా వేరే అధికారిని నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు సైదులు, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు నిధులు మంజూరు చేయాలని వినతి : కార్పొరేటర్ అరుణ

జడ్‌సి వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జూలై 2 ప్రభాతవార్త: రాబోయే బోనాల పండుగకు సైదాబాద్ డివిజన్‌లోని దేవాలయాల వద్ద మరమ్మత్తు పనులతో పాటు తగిన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మంగళవారం జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాల వద్ద తగిన మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

విద్యారంగంలో మార్పులపై దివ్యాంగ విద్యార్థుల కోసం సెమినార్

మలక్‌పేట, జూలై 2 ప్రభాతవార్త: విద్యా రంగంలో ఆయా మార్పులకు అనుగుణంగా ప్రాథమిక విద్యా వ్యవస్థలో వివిధ వైకల్యాలు గల విద్యార్థులు విద్యనభ్యసించడంలో తీసుకురావాల్సిన మార్పులపై బుధవారం నగరంలోని రాజ్‌భవన్‌లోని సంస్కృతి హాల్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖతో కలిసి రాష్ట్ర స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు ఫెడ్ సంస్థ ఛైర్మన్ మద్దెల గంగారాం, ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణమేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుళ వైకల్యం, మానసిక ఇతర వైకల్యాలు గల విద్యార్థుకు విద్యను సరళంగా ఎలా బోధించాలి, ఎటువంటి మార్పు తీసుకురావాలి అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ నూతన భవనం ప్రారంభం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం, జూలై 2 ప్రభాతవార్త: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు, సీనియర్ సిటిజన్స్‌కు అదనంగా రెండు అంతస్తులు నిర్మించేందుకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిట్టు కృష్ణలు మాట్లాడుతూ నూతన భవనానికి ఎమ్మెల్యే 6 లక్షలు ఇచ్చారని, అందుకు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి సహకారం అందించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నూతన భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు బండి ఆంజనేయులు, వరప్రసాద్, చప్పిడి సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ యూనుస్ ఖాద్రి, నాయకులు అనిల్‌చౌదరి, మాధవరం నర్సింహ్మారావు, సుమన్‌గౌడ్, రమేష్‌నాయుడు, రాఘవేందర్‌రావు, గడ్డం మల్లేష్‌గౌడ్, యాది ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పించాలి

కుమ్మరికుంటను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్, కార్పొరేటర్

హయత్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: నగర శివారు ప్రాంతమైన హయత్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంతకేశవపాటిల్‌ను కోరారు. జోనల్ కమిషనర్ మంగళవారం హయత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కుమ్మరికుంట, బాతుల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను హయత్‌నగర్‌లో ఘనంగా జరుపుతారని, ఆడ బిడ్డల సౌకర్యార్థం కుమ్మరికుంట వద్ద బతుకమ్మ కొలనును ఏర్పాటు చేయాలని కోరారు. కుమ్మరికుంట చెరువు కట్టపై రోడ్డును వేయాలని తద్వారా పదుల సంఖ్యలో కాలనీవాసులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.బాతుల చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్ నగర శివారులో ఉండడం జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటుందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీసీ యాదయ్య, ఈఈ రమేష్ బాబు, డీఈఈ దామోదర్‌రావు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని, ఏఈ చంద్రశేఖర్, శానిటేషన్ డీఈఈ లావణ్య పాల్గొన్నారు.

దశలవారిగా అభివృద్ధి పనులు : లచ్చిరెడ్డి

కాలనీ సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జూలై 2 ప్రభాతవార్త: దశలవారిగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో రూ. 15 లక్షలతో ప్రారంభం కానున్న పార్కు అభివృద్ధి పనులను లచ్చిరెడ్డి అధికారులు, కాలనీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. అనతరం ఆయన మాట్లాడుతూ బుధవారం పార్కు అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని, త్వరలో పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు ఉపయోగపడేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ దామోదర్, డిజిఎం రాజ్‌గోపాల్, ఎఇ నరేందర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జడ్‌సికి వినతి

హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందజేస్తున్న పవన్ కుమార్

ఎల్.బి.నగర్, జూలై 2 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను మంగళవారం కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్లో చేపట్టాల్సిన అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలకు సంబంధించిన విషయాలను జోనల్‌కమిషనర్‌కు వివరించినట్లు పవన్ కుమార్ తెలిపారు. రోడ్లు, పైప్‌లైన్లు, కమ్యూనిటీహాల్ ఇతర సమస్యలతో పాటు గాయత్రిపురం, నాగేశ్వర్ నగర్ కాలనీ, శ్రీ రామ లింగేశ్వరకాలనీ, బృందావన్ కాలనీ మీదుగా మూసీ నదికి వర్షపు నీరు ప్రవహించుటకు బాక్స్‌డ్రైనేజ్ పనులు వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో వరదలు భారీగా సంభవించడం వల్ల రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి అస్తవ్యస్తంగా మారి అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని బాక్స్ డ్రైనేజ్ పనులను పూర్తి చేసి నూతన రోడ్లను నిర్మించాలని కోరారు.

సమస్యలను పరిశీలించిన జోనల్ కమిషనర్... నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించి పలు సమస్యలను పరిశీలించారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్ నాగోల్ డివిజన్‌లో ఉన్న సమస్యలను జోనల్ కమిషనర్ వివరించారు నాగోల్ నుండి తాజ్ హోటల్ వరకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, నాగోల్ చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసినట్లు చింతల తెలిపారు. అదేవిధంగా ఆనంద్ నగర్ చౌరస్తా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు సురేందర్ యాదవ్ తెలిపారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి : ఎమ్మెల్యే బలాల

అస్మాన్‌ఘడ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

మలక్‌పేట, జూలై 2 ప్రభాతవార్త: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్‌పేట, అస్మాన్‌ఘడ్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాల పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు షీలారాణి, వెంకన్న, అల్తాఫ్, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండోనేషియాలో అంతర్జాతీయ మేయర్ల సదస్సు



వివిధ దేశాల మేయర్లతో బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: ఇండోనేషియాలోని జకార్తాలో ప్రారంభమైన అంతర్జాతీయ మేయర్ల సదస్సుకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి హాజరయ్యారు. యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగనున్న ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనాలని పారిజాతకు ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో తన భర్త బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డితో కలిసి ఇండోనేషియా దేశ రాజధాని జకార్తాలో జరిగిన మేయర్ల సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ జకార్తా గవర్నర్ హిరుబుడి హార్టనో, ఎకనామిక్ డెవలప్‌మెంట్ సెక్రటరీ జనరల్ నవీద్ హనీఫ్, భారత్ తరపున ఇండోనేషియాలో కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గీత సబర్వాల్, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్, గవర్నమెంట్ డైరెక్టర్ జనరల్, మాజీ ఐఎఎస్ ఆఫీసర్ డాక్టర్ జయరాజ్ ఎం.ఫథక్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని బిజెవైఎం డిమాండ్

సరూర్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో భారీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని బిజెవైఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్‌లోని బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెవైఎం నాయకులు ధర్నా చేసి ఎమ్మార్వోకు డిమాండ్ల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్లు వేయకుండా అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకుండా ఏదో నామమాత్రంగా పోస్టులను భర్తీ చేయడానికి యత్నిస్తున్నదని వారు విమర్శించారు. వివిధ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్నా కేవలం కొన్ని పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు జారీ చేస్తున్నదని వారు ఆరోపించారు. ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నాలను మానుకొని గ్రూప్ 2, 3 పోస్టులను అదనంగా పెంచాలనీ, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలనీ, 25 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కన్వీనర్ శివప్రకాశ్‌రెడ్డి, మీర్‌పేట్ అధ్యక్షుడు కొతాడి ప్రదీప్, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఇంఛార్జిగా కొండ్రు పురుషోత్తం నియామకం

తుర్కయాంజాల్, జూలై 2 ప్రభాతవార్త : వికారాబాద్‌జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఇన్చార్జిగా కొండ్రు పురుషోత్తం నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సబ్యులు బోసుపల్లి ప్రతాప్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవితో మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి, ఎస్సీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

సరూర్‌నగర్, జూలై 2 ప్రభాతవార్త: ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం బాలాపూర్ మండల కార్యదర్శి యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లెనిన్‌నగర్‌లోని బాలాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత